
# జాగృతి

డి. కామేశ్వరి



రాత్రి ఎనిమిదిన్నర! అపుడే రెండిడ్లెన్లు, అరటిపండు తిని- మజ్జిగ తాగుతూ సావకాశంగా టి.వి. ముందు కూర్చున్న లలితమ్మ బాల్కనీలో దబ్బున ఎవరో దూకిన చప్పుడికి వెనుదిరిగి చూసింది. ఎవరో మనిషి గెంతి ఆమెవైపే రావడం చూసి ఎవరూ అంటూ లేవబోయింది.

ఆమె కుర్చీలోంచి లేచేలోగానే వెనకనించి ఎడంచేత్తో ఆమె నోరుమూసి, కుడిచేత్తో జేబులోంచి కత్తితీసి ఆమె మెడకి ఆన్చి "ఏయ్ బుడ్డీ, అరవకు, గడబిడ చేస్తే సఫా చేస్తా జాగ్రత్త. నోర్మూసుకుని గమ్మునుండు" అన్నాడు కరకుగా. లలితమ్మ గింజుకుంది. ఆ యువకుడి కబంధహస్తం పట్టునించి తప్పించుకోవాలని పెనుగులాడింది. ఆమెకి ఊపిరి ఆడడం లేదు. భయంతో ప్రాణం పోయినట్టే ఉంది. 'నోటిమీదనించి చెయ్యి తీయి అరవను' అన్నట్టు సైగచేస్తూ నమస్కారం పెట్టింది. "అరవ్వగదా!" ఆవిడ చప్పున తల ఆడించింది. వాడు ఆమె నోటిమీదనించి చెయ్యి తీసి కత్తిమాత్రం మెడమీదే ఉంచి "చూడు నన్ను పోలీసులు వెతుకుతున్నారు. నీవు అరిచి గడబిడ చేస్తే ఖతం చేస్తా. సమజయిందా. నీ ఇంటికి పోలీసులు వచ్చి అడిగితే ఎవరూ రాలేదని చెప్పాలి. అలా చెప్పకపోతే నీ ప్రాణం తీస్తా" కత్తి ఝుళిపిస్తూ బెదిరించాడు. లలితమ్మ బిక్కచచ్చిపోయి అలాగే అంది తల ఊపి.

పాతికేళ్ల కుర్రాడు. చామనచాయ. గడ్డం పెంచాడు. మాసిపోయిన జీనుప్యాంటు, గళ్లచొక్కా, ముఖంలో కరకుదనం, కళ్లల్లో క్రౌర్యం. చూడగానే దేనికన్నా తెగించే రకం అని అర్థం అయిపోయింది. పోలీసులు వెతుకుతున్నారంటే ఏం వెధవపని చేసాడో, దొంగతనమా? హత్యా? బాల్కనీకి గ్రిల్లు పెట్టిద్దామనుకుంటూనే అశ్రద్ధ చేసింది. మూడో అంతస్థు ఎవరొస్తారు, గేటు దగ్గిర వాచ్‌మన్ ఉంటాడు అనుకుంది. ఇలాంటి సంఘటన ఎదురుచూడని అమెకిది ఒకరకం షాక్. అయినా పైకి నిబ్బరంగా కనిపించాలని ప్రయత్నిస్తూ "ఎవరు బాబు నీవు? పోలీసులు ఎందుకు వెతుకుతున్నారు? ఏం చేశావు?" సౌమ్యంగా అడిగింది. "ఏయ్, చుప్, మాట్లాడకు, అదంతే నీకెందుకు. నోరుమూసుకుని ఉండు. ఆఁ.. పోలీసులు వస్తే ఏం చెపుతావు... మల్ల చెప్పు."

"చెపుతాగాని, పోలీసులు లోపల చూస్తాం అంటే ఏం చెయ్యాలి నేను?"

వాడు ఒక్కక్షణం ఆలోచించి "ఇక్కడ దాక్కోడానికి ఏం చోటుంది. జల్దీ చెప్పు." చుట్టూ చూశాడు. డైనింగ్ టేబిల్‌పైన గోడమీద తలుపులవైపు చూపిస్తూ "అదేంది అక్కడ ఏముంది?"

"అది అక్కరలేని సామాన్లు పడేసుకునే అటక.. పెట్టెలు అవి ఉన్నాయి."

వాడు డైనింగ్ టేబిల్ దగ్గరకు కుర్చీ జరిపి ఎక్కి తలుపు తీసి లోపలికి చూసి "ఆ ఇక్కడ



## సినిమాఫక్కీ ప్రేమకథ!

ఈమధ్య 'ఆవిడా మా ఆవిడే', 'రాణా'లో నటించిన హీరోయిన్ హీరా ప్రస్తుతం తమిళంలో సెన్సేషనల్ హీరోగా వెలుగొందుతున్న అజిత్‌ని ప్రేమించింది. అజిత్‌కూడా ప్రేమించాడు. ఇది సాధారణమైన సినిమాకథ కాదండోయ్! సహజంగా సినిమావాళ్లు ప్రేమలో పడినా, 'అది పుకారు, గాసిప్...గిట్టనివాళ్లు ప్రచారం చేశారు' అని చేతులు దులుపుకోవడం, తర్వాత పరోక్షంగా కత్తులు నూరుకోవడం సహజం. కానీ హీరా-అజిత్ విషయంలో ఇది రివర్స్ అయింది. అభిమానం ప్రేమగా మారి, పెళ్లిదాకా వెళ్లి ఏడుకొండులు ఎక్కి తిరుమల వేంకటేశ్వరుని దర్శించి వచ్చినా ఆ మూడుముళ్లూ పడతాయి అనే సమయంలో అనుకోని అవాంతరం - అజిత్ కుటుంబంలోనివారు హీరాతో పెళ్లికి ఒప్పుకోలేదని వినికిడి. దీంతో నిరాసపడిన హీరా, "అజిత్ బాగుండాలని కోరుకుంటున్నాను" అంటూ, ఆత్రేయగారి 'ఎక్కడ ఉన్నా, ఏమైనా ...' పాట పాడుతోంది. అలాగే అజిత్ కూడా "హీరా పిచ్చిది, పిచ్చి ప్రేమతో ఏవేవో అంటుంది. హీరాకి అన్యాయం జరగదు!" అంటూ హీరా ప్రేమకు న్యాయం చేస్తానన్నట్లు అభయం ఇస్తున్నాడు.

చోటుంది. ఇదిగో ఎవరన్నా పిలిస్తే నేనిక్కడికి ఎక్కేవరకు తలుపు తీయకూడదు. నేను లోపల ఉండగా పోలీసులకి ఏదన్నా చెప్పాలని ప్రయత్నించావో బతకవు. నేనా తలుపు సందునించి చూస్తూనే ఉంటా. నన్ను పట్టిస్తే నిన్ను మావాళ్లు వదలరు. తెలిసిందా!" కఠినంగా అన్నాడు.

"చెప్పనులే బాబూ. ముందు అలా కూర్చో. మంచినీళ్లు తాగుతావా?" చమటలు కక్కుతున్న అతన్ని దయగా చూసి అంది. ఫ్రిజ్ తీసి చల్లని నీరు గ్లాసులో పోసి ఇచ్చింది. రెండు గ్లాసులు గటగట తాగి చెమట తుడుచుకున్నాడు. కాస్త స్థిమితపడి కుర్చీలో కూర్చుని "నీ ఇంట ఎవరెవరున్నారు? ఇపుడెవరన్నా వస్తారా?" ఆరా తీసాడు.

"నేను ఒక్కర్తినే ఉంటాను. పనిపిల్ల ఏడుగంటలకి వెళ్లిపోయింది. మళ్లీ ఏడుగంటలకి గాని రాదు. నీ పేరేమిటి నాయనా?" ఆప్యాయంగా అడిగింది. ఈ సారి కఠినంగా కసరకుండా లలితమ్మవంక చూసి 'శ్రీను, శ్రీనివాస్' అన్నాడు.

"నీవు లోపలికి ఎలా వచ్చావు. గేటు దగ్గర వాచ్‌మన్ చూడలేదా? నీవిలా బాల్కనీలోకి ఎక్కడం ఎవరూ చూడలేదా?" అనుమానంగా అడిగింది.

"బయటినుంచి రావడం ఏమిటి? మేం ఉండేది మీపైన ఇంట్లో గదా. అక్కడనించి కిందికి దిగివచ్చా... పోలీసులు తలుపు కొడుతుంటే..."

"ఓ పైనిల్లా. అదే నిన్ను ఎక్కడో చూసాననిపించింది. మరి పోలీసులు వెళ్లిపోయారా?"

"ఏమో చాలాసేపు తలుపులు కొట్టారు. లోపల లేననుకున్నారో.. ఇంకెవరినన్నా అడుగుతున్నారో తెలియదు." అంటూ బాల్కనీదాకా వెళ్లి తొంగి చూసి మళ్లీ వెనక్కి వచ్చాడు. ఇంతలో టకటక తలుపులు చప్పుడవడంతో శ్రీను కుర్చీమీదనించి అటకెక్కి తలుపులు మూసుకున్నాడు. లలితమ్మకుర్చీ సరిగా జరిపి నెమ్మదిగా వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా పోలీసులు, అవిడ ఆశ్చర్యంగా చూసింది.

"ఏమ్మా! ఇటు ఎవడన్నా వచ్చాడా? బాల్కనీలోంచి ఎవడన్నా దిగాడేమో చూశారా?" అంటూ బాల్కనీదాకా వెళ్లి చూశాడు.

"ఎవరు? నేనేం చూడలేదే. నేను టి.వి. చూస్తూ కూర్చున్నాను... ఎవరు దొంగా.. ఎవరింట్లో నన్నా దూరాడా?"

"దొంగ అంటే దొంగ కాదులెండి. రౌడీ, గుండా. మీ పై అంతస్థులో ఉంటారే ఆ గుంపువాడు. ఒకడు పారిపోయాడు వెనకనించి-మేం తలుపులు తడ్తుంటే ఇలా వెనకనించి దిగి పారిపోయినట్టున్నాడు. గేటు దగ్గర వాచ్‌మన్ మోటార్ ఆన్ చేయడానికి వెళ్లాడు. ఈలోగా అటునించి తప్పించుకుపోయాడు. వెధవ?"

"ఏం జరిగింది? ఏం చేసాడు?"

"వీళ్లంతా గుండాలమ్మా... ఊర్లో అల్లర్లు చెయ్యడమే వీళ్లపని. వీళ్ల లీడరు ఓ రాజకీయనాయకుడు. వీళ్లందరిని పెంచి పోషిస్తూ అసరం వచ్చినపుడు అల్లర్లు సృష్టిస్తూ అందరిని భయపెట్టి బతుకుతుంటారు. ఆఫీసు పేరుతో ఈ ఫ్లాట్ అద్దెకు తీసుకుని ఈ మూకని ఇక్కడ పెట్టాడు... సరే జాగ్రత్తగా ఉండండమ్మా. వంటరిగా ఉన్నట్లున్నారు. తలుపేసుకోండి" అన్నాడు ఇనస్పెక్టరు.

"ఇప్పుడేం చేశారు బాబు వీళ్లు. ఎందుకు వెతుకుతున్నారు?" లలితమ్మ కుతూహలంగా అడిగింది.

"ఓ పెట్రోల్‌బంకులో ఫ్రీగా పెట్రోలు పోయమంటే పోయనన్నందుకు ఈ గుంపు అంతా కలిసి అన్ని విరగ్గొట్టి, మొత్తం ధ్వసంచేసి పారిపోయారు. పోలీసులురావడంతో అంతా తలోమూలా పారిపోయారు. ఈ శీనుగాడు ఇటు వచ్చాడని కబురు అంది వచ్చాం. పారిపోయాడు రాస్కెల్. ఎక్కడికి పోతాడు. ఇరవైనాల్గుగంటల్లో ఎక్కడున్నా పట్టుకుని మక్కెలిరగదన్ని సెల్లో పడేస్తాం" ధీమాగా అంటూ వెళ్లిపోయాడు. లలితమ్మ తలుపులు మూసి వచ్చి "దిగు బాబూ పోలీసులు వెళ్లిపోయారు" అంది. శ్రీనూ కిందకి దిగివచ్చాడు. వళ్లంతా చెమటలో తడిసి ముద్దయింది. గ్లాసు నీళ్లు తీసుకుని గటగటతాగాడు.

"ఎందుకోబాబూ, మీరంతా ఇలాంటి పనులు చేస్తారు. ఇపుడు చూడు. పోలీసులు మీకోసం వెతుకుతున్నారు. ఎన్నాళ్లు దాక్కుంటారు. పట్టపడితే జైల్లో పడేసి తన్నరు" అంది సానుభూతిగా చూస్తూ.

"ఏడిశారు. ఇదంతా మాకలవాటే... మా అన్న బెయిలుమీద మమ్మల్ని ఇడిపించి తీస్కపోతాడు"-నిర్లక్ష్యంగా అన్నాడు.

"అయినాబాబూ, నాకు తెలీక అడుగుతా, మీరు పెట్రోలు ఉరికే పోయమంటే ఎవరన్నా పోస్తారా?"

"పొయ్యాల. మేం అడిగితే లేదంటే ఊరుకుంటాయా?" పొగరుగా అన్నాడు.

"బాగుంది. మీరు ఏది అడిగితే అది ఇయ్యాలి. లేదంటే ఇలా దౌర్జన్యం చేస్తారన్నమాట"-తిరస్కారంగా అంది.

"అంతే మల్ల. నాయాల డబ్బడగడానికి ఆడికెంత ధైర్యం. అందుకే ఆడి పొగరు దించాం. బద్మాష్ మల్లా ఆరునెల్లదాకా గమ్మునుంటాడు.' నిర్లక్ష్యంగా అన్నాడు. ఇది వాళ్లకి చాలా మామూలు విషయం అన్నది అర్థమైంది అవిడకి. పేపరు తెరిస్తే రోజూ గుండాల, రౌడీల ఆగడాలు దర్శనమిస్తూనే ఉన్నాయి. ఇన్నాళ్లు చదివింది ఇపుడు

### జలబిందువు - సాగరం

ఒకసారి ఈ నీటిచుక్క సాగరంలో కలిస్తే, అది సాగరమే అవుతుంది. అది నష్టపోయేదేమీ లేదు; అంతా లాభమే! అది వదిలేసిందల్లా ఒక చిన్నపేరూ, ఊరూ మాత్రమే. అయితే, ఇప్పుడది ఎంతో విశాలమైపోయింది. భగవదైక్యంవల్ల మనం పోగొట్టుకోగలిగిందేమీ లేదు. ఇక్కడ మన సొంత మయింది ఏమున్నదికాబట్టి పోగొట్టుకోగలుగు తాం? పైపెచ్చు ఆయనలో చేరినందువల్ల మనకే యావత్తూ లభిస్తుంది. పోగొట్టుకునేదల్లా మన సంకెళ్లూ, బంధాలు, చెఱసాలలు. మన ప్రస్తుత మనుస్సు ఒక పెద్ద చెఱసాల. దివ్యమైన మనస్సు నెరిగితే సంపూర్ణస్వేచ్ఛ లభిస్తుంది.

**-రజనీష్**

అనుభవంలోకి వచ్చింది. ఈ రాత్రంతా ఇక్కడే ఉంటాడేమో? అడిగితే ఏం అంటాడో? వంటరిగా ఇంట్లో పీడిని పెట్టుకుని ఎలా పడుకోవాలి. ఆమె ఆలోచన గుర్తించినట్టు "ఇదిగో అమ్మా, ఈ రాత్రికి ఈడనే పడుకుంటా. నీకేం పరవాలేదు. నీ వెళ్లి గదిలో పడుకో. నేనేం మామూలు దొంగని కాను. నీ సామానేం పట్టుకుపోను. ఇదిగో ఈ తివాచీమీద పడుకుంటా. బైటికి పోతే పోలీసులకి దొరికిపోతా. తెల్లారి అన్నదగ్గిరకి పోత. మా అమ్మలాంటిదానివి నీకేం భయమొద్దు. పోయి పడుకో" అన్నాడు..

లలితమ్మకి ధైర్యం వచ్చింది. గట్టిగా పొమ్మని ఎలాగూ చెప్పలేదు. ఇలాటివారితో మంచిగా ఉంటేనే నయం.

"అలాగే బాబూ, నువ్వు కింద ఎందుకు. ఆ గదిలో మంచం ఉంది, పోయి పడుకో. ఇంతకీ ఏదన్నా తిన్నావా?" ఆప్యాయంగా అడిగింది. ఆ అభిమానానికి శ్రీను కదిలిపోయాడు. లేదన్నట్టుగా తల ఆడించాడు.

"అయ్యో! ఉండు నాయనా ఏదన్నా తిందువుగాని. రాత్రిళ్లు నేను అన్నం తినను. ఫలహారం చేస్తా. ఉండు దోసెలపిండి ఉంది. రెండు దోసెలు వేస్తాను. తిందువుగాని" లేస్తూ అంది.

"వద్దమ్మా, రెండరిటిపళ్లు ఇంత మజ్జిగ ఇయ్యిచాలు" మొహమాటంగా అన్నాడు.

"అయ్యో తిండి తినే వయసు నీది. అర్ధాకలితో ఎలా పడుకుంటావు. ఎంతసేపు దోసె వేయడం?' ఫ్రిజ్ తెరిచి గిన్నె తీసి పట్టుకుని వంటింట్లోకి వెళ్లింది. వేడివేడిగా రెండు దోసెలు వేసి పచ్చడి వేసి డైనింగ్ టేబిల్‌మీద పెట్టి, రా బాబూ! వచ్చి తిను' అంది. రెండరటిపళ్లు, మజ్జిగకూడా పెట్టింది. శ్రీనూ తింటున్నంతసేపు ఆమెనే గమనించాడు. ఈవిడ ఈ వయసులోనే ఇంత పచ్చగా ఉందంటే వయసులో ఎంతందంగా ఉండేదో. పండిన తమలపాకులా, నెరిసిన జుత్తులో కూడా ఎంతందంగా, హుందాగా ఉంది. గొప్పింటావిడ అని చూడగానే తెలిసిపోతుంది అనుకున్నాడు. చేతులకి నాలుగేసి మెరిసే బంగారు గాజులు, చెవులకి రవ్వల దుద్దులు, మెడలో సన్నని చెయిను, తెల్లచీర జాకట్లతో ఎంత దర్జాగా ఉంది. డెబ్బై ఏళ్లుంటాయోమో అనుకున్నాడు.

"మీరు ఒక్కరేనా ఉండేది. పిల్లలు ఎవరూ లేరా?" అడిగాడు.

"పిల్లలిద్దరూ అమెరికాలో ఉన్నారు బాబూ. ఇద్దరూ ఇంజనీర్లే పెళ్లిళ్లయి అక్కడే ఉన్నారు.

"వంటరిగా ఒక్కరూ ఉన్నారు. మీరూ అమెరికా పిల్లల దగ్గిరకెళ్లి పోకూడదామ్మా"

"కిందటేడే ఆయన పోయారు బాబూ, అప్పటివరకు పక్కవీధిలో ఉన్నాం. ఆయన పోయాక పిల్లలు అమెరికా వచ్చేయమని బలవంత పెట్టారు. అక్కడ నాకేం తోస్తుంది నాయనా. అంతా ఉద్యోగాలకి పోతారు. అంతేకాక ఆ చలి నాకు పడదు బాబూ. నే రానంటే ఒక్కర్తివి ఉండద్దు అని ఈ ఫ్లాట్ కొని , దీన్లో అయితే చుట్టూ జనం, గేటుముందు కాపలా ఉంటుంది. పిలిస్తే పలికే ఇరుగుపొరుగు ఉంటారని ఇక్కడ ఏర్పాటు చేసి వెళ్లారు."

"ఇంట్లో తోడుకి ఎవరన్నా పనమ్మాయిని పెట్టుకోవాల్సిందమ్మా!"

"ఇంకా కాలు చేయి ఆడుతూంది గద బాబూ, పనిపిల్ల ఉదయంనించి ఉండి అన్ని పనులు చేసి పెడుతుంది."

"అయినా కాలక్షేపానికి-"

"కాలక్షేపానికేం కొదవ. టి.వి. ఉంది. పుస్తకాలున్నాయి. ఇరుగుపొరుగు ఆడవాళ్లు వచ్చిపోతుంటారు. శనివారం రామకృష్ణమఠంకి వెడతాను. ఆదివారం జిడ్డుకృష్ణమూర్తి సెంటర్‌కి వెడతను. శుక్రవారం లలిత సహస్రనామార్చనకి వెడతాను. అవతలి వీధిలో మా అక్కపిల్లలున్నారు. మలక్‌పేటలో తమ్ముడున్నాడు. కారు డ్రైవరు రమ్మన్నపుడల్లా వస్తాడు దేనికి లోటు లేకుండా హాయిగా ఉన్నాను బాబూ. హాయిగా ప్రశాంతంగా చదువుకుంటూ ఉంటాను" అంది.

"మీ అమ్మా, నాన్న, తోబుట్టువులు అందరూ ఉన్నారా నీకు . వంటరిగా ఇక్కడెందుకు ఉంటున్నావు-"

శ్రీను తినడం పూర్తిచేసి చెయ్యి కడుక్కున్నాడు. ఆమె ప్రశ్నలకు ఓ క్షణం అతని మొహంలో విషాదచాయ అలుముకుంది. "అమ్మ, న్నాన్న, అక్క, తమ్ముడు అందరూ ఉన్నారు. కాని వాళ్లకి నేను లేనమ్మా. నన్నందరూ వదిలేశారు" అదోలా నవ్వి అన్నాడు.

లలితమ్మ అర్థంకానట్టు చూసింది. "ఈ ఊళ్లోనే ఉంటారా అంతా, మీ నాన్నేం చేస్తారు?"

"లేదు. మాది వికారాబాద్ దగ్గిర పాతూరు గ్రామం. మా నాన్న రైతు. ఐదెకరాల పొలం. బియ్యం, కూరగాయలు పండిస్తాడు మా అయ్య.

"నీవేం చదువుకోలేదా బాబూ-" వివరాలు ఆరా తీయడం ఆరంభించింది.

"ఎందుకు చదవలేదు. బి.కాం. చదివా. కడుపు కట్టుకుని చదివించాడు అయ్య. రెండెకరాల పొలం అమ్మి డిగ్రీ చదివించాడు. ఈ చదువు నాకేం ఇచ్చింది. మా అయ్యకి అప్పులు మిగిల్చింది. మూడేళ్లు ఉద్యోగం దొరక్క ఇంట్లో అయ్య, అమ్మ కూలీ పన్లకి పోతుంటే తిని కూర్చోలేక చచ్చిపోదామనుకున్నా. పొలం పోతానంటే ఇంత చదువు చదివింది మట్టిపనికా కొడకా అనేది అమ్మ..."

"ఉద్యోగం దొరక్కపోతే ఏదన్నా చిన్న వ్యాపారం..."

"యాపారం. అంత మాకాడ పైసలుంటే ఈ తిప్పలేంది అమ్మా. మా మల్లేశ్ నన్ను అన్నకి పరిచయం చేయకపోతే ఈపాటికి చెర్లో దూకి చచ్చేవాడిని."

"మల్లేశ్ ఎవరు?"

శ్రీను ఒక్కక్షణం ఆలోచిస్తూ ఆగాడు- "నీవేందో మా నాయనమ్మలాగ అగపడతు న్నావు- అందుకే నీకాడ సెప్తున్నా- మల్లా ఎక్కడా అనమోకు. అన్నంటే మా ప్రభాకర్.. ఎమ్మెల్లే, మల్లేశు ఆడి తాలూకు రైట్ హాండ్. మల్లేశు హైస్కూలు కాడ నాదోస్తు. ఆడికి చదువబ్బ లేదు. స్కూల్లోకూడా రౌడీలా తిరిగేవాడు. ఆడు అన్నకి ఎక్కడో దూరంబంధువు. అన్న గ్రూపులో చేరిపోయి అన్నవెంట తిరుగుతుండేవాడు. నేను ఉద్యోగం లేక బేకార్‌గా తిరుగుతుంటే అన్నకి పరిచయం చేశాడు. అన్న ఏం చేపితే మేం అది చెయ్యాలి. అన్నమీద ఈగవాలితే మేం ఊర్కోం. మా అందరికి మస్తుగా డబ్బిస్తాడు. ఇక్కడ ఇల్లు తీసుకుని మమ్మల్ని పెట్టాడు. మల్లేశు మా లీడరు. ఎలక్షన్ అపుడు, ఊర్లో ఏపార్టి తగాదాలు వచ్చినా మేం అన్నకి దన్నుగా ఉంటాం. మమ్మల్ని పోలీసోళ్లు పట్టికెడితే అన్న జామీనిచ్చి విడిపిస్తాడు. అన్నకి మేం దన్ను, మాకు అన్న దన్ను.."



## కృష్ణవంశీ స్పెషాలిటీ!

'గులాబి'తో తన ఉనికిని పరిశ్రమకు చాటుకున్న కృష్ణవంశీది చిత్రమైన మనస్తత్వం. 'నిన్నే పెళ్లాడతా'తో సెన్సేషనల్ డైరెక్టరయ్యాడు. ఇది ఎన్ని అవార్డులు గెలుచుకుందో లెక్కలేదు. ఎన్నో ఆఫర్లు వెంటబడినా తొందరపడక సొంతంగా తీసిన భారీచిత్రం 'సింధూరం' అవార్డులూ, రివార్డులూ గెలుచుకున్నా కమర్షియల్‌గా సక్సెస్ కాలేకపోయింది. మూడవచిత్రం ఘోరపరాజయంపాలైన తర్వాత నాలుగైదు కోట్ల రూపాయల చిత్రం 'చంద్రలేఖ'ని కృష్ణవంశీ చేతిలో పెట్టడం నాగార్జున మంచిమనసుకి, స్నేహభావానికి ఒక ఉదాహరణ!

సైలెంట్‌గా ప్రారంభమై పాటల విడుదలకూడా జరిగిపోయింది. కృష్ణవంశీ చిత్రంలో పాటలు విన్నప్పటికంటే చిత్రంలో చూసినప్పుడు చాలా బాగుంటాయి. ఈ చిత్రం ఈరోజు టాకాఫ్ ద ట్రేడ్ అయింది. ఇందులో నటించినవారందరూ ఎవరికి వారే ' ఈ సినిమా నా కెరీర్‌లో బెస్ట్ సినిమా' అని పబ్లిగ్గా స్టేట్‌మెంట్లు ఇస్తున్నా, నాగార్జున ఫాన్స్ రెచ్చిపోయి ఆనందిస్తున్నా " నేను మాట్లాడను, మై జాబ్ షుడ్ స్పీక్!" అనే కృష్ణవంశీ ప్రశాంతంగా ఉన్నాడు.

"అంటే మీ అందరినీ పోషిస్తూ, మీ అందరిచేతా వెధవ పనులు చేయిస్తాడన్నమాట మీ అన్న-" తిరస్కారంగా అంది లలితమ్మ.

శ్రీను రోషంగా చూశాడు.

"అన్నని ఎవరన్నా ఒక్కమాటంటే ఊర్కోం. అన్న మాకు తిండి పెట్టే దేముడు."

"దేముడైతే వెధవ పనులు చేయించడు. ఇలా గుండాలుగా తయారుచేసి దౌర్జన్యాలు చేయిస్తూ ప్రోత్సహించడు" ధైర్యంగానే అంది.

"మాకు తిండెట్టేవాడే దేముడు. మాకు ఎవరూ ఉద్యోగాలివ్వరు. వ్యాపారానికి డబ్బుండదు. బేకారుగా తిరగుతుంటే దగ్గరచేరదీసి తమ్ముళ్లా చూస్తున్నాడు మా అన్న. అందుకే మాకు దేముడు" పొగరుగా అన్నాడు.

"హు.. తనస్వార్థం కోసం చేరదీశాడు కాని మీమీద జాలితోగాదు- ఈ రాజకీయనాయకులకి జైకొట్టేవాళ్లు, తగాదాలు, కక్షలు వచ్చినపుడు తన్నుకోడానికి, పొడుచుకోడానికి, రాళ్లు రువ్వడానిక్కి, బస్సులు తగలబెట్టడానికి మీలాంటివారిని పదిమందిని పోగేసి పోషిస్తుంటారు. అదేదో మీరంటే దయని, ప్రేమని పొంగిపోతుంటే జాలేస్తుంది. అంత దయామయుడయితే పదిమంది అనాథపిల్లలని తిండి, బట్ట ఇచ్చి పోషించమను. పేపరు తెరిస్తే చాలు రోజా మురాలు. కక్షలు. తగాదాలు, పొడుచుకోవడాలు...ఛాఛా... ఈ హింస, దౌర్జన్యం రోజురోజుకు పెరిగిపోతున్నాయి లోకంలో. మీరేదో వీరుల్లా, పెద్ద రౌడీల్లా అమాయకులమీద దౌర్జన్యం చేస్తారు. సినిమా టికెట్లు ఇవ్వకపోతే థియేటర్లు తగలెడతారు. పెట్రోలు పోయకపోతే బంకులు నాశనం చేస్తారు. టిక్కెట్లడిగితే బస్సులు తగలెడ్తారు. మతకలహాలు సృష్టించి, అమాయకులని చంపుతారు. మిమ్మల్ని జనం ఎంత అసహ్యించుకున్నా మీకర్థంగాదు నాయనా. ఎందుకిలాటి రొంపిలోకి దిగబడి మీ యువత నిర్వీర్యమయిపోతున్నది. ఈ హింస, దౌర్జన్యం రోజురోజుకి పెరిగిపోతే, శాంతి, సామరస్యాలకి చోటెక్కడుంటుంది. రేపటి భవిష్యత్తు కాపాడాల్సిన మీ యువతరం ఇలా పెడతోవ పడితే దేశం ఏంగావాలి?"

"హూఁ.. దేశం మా సంగతి దేశానికేం పట్టింది. మాకుద్యోగాలు లేవు. డబ్బులు లేవు. మరి మేం ఎట్ల బతకాలి. అంతా కబుర్లు చెపుతారు. ఉపన్యాసాలొద్దు" కోపంగా అన్నాడు.

"బాబూ దేశంలో ఉన్న అందరికి, చదివిన అందరికి, గవర్నమెంటు ఉద్యోగాలెక్కడ ఇవ్వగలదు? ఇప్పటికే ఉద్యోగులకి జీతాలు ఇచ్చేసరికి ఖజానా ఖాళీ అవుతున్నది. డబ్బు సంపాదనకి గవర్నమెంటు ఉద్యోగమే ఉండాలా? కుర్చీలో కూర్చుని చేసేదే ఉద్యోగమా? మీరేం చదివితే దానికి సరిపడ ఉద్యోగం ఇస్తానని గవర్నమెంటు వాగ్దానం చేసిందా?" రెట్టించింది లలితమ్మ.

"మరి ఎందుకు చదవాలి మేం? మేం ఎలా బతకాలి మరి?"

"బాబూ చదువు విజ్ఞానంకోసం. లోకజ్ఞానంకోసం మాత్రమే అనుకుని, విదేశాల్లో మాదిరి- చిన్నా పెద్దా అనుకోకుండా ఎవరికి ఏది వీలయితే ఆ పని చేసిననాడే దేశం ప్రగతి సాధిస్తుంది. అక్కడ ఎవరికి అందింది వారు చేస్తారు. పేపర్లు పంచుతారు. పెట్రోలు బంకుల్లో పనిచేస్తారు. బాత్‌రూములు కడుగుతారు. షాపుల్లో పనిచేస్తారు. చదువుకున్నాం ఈ పని ఎలా చేస్తాం అనుకోకుండా చేస్తారు కాబట్టే వారికి సంపాదన కష్టంకాదు. నీతిగా నిజాయితీగా సంపాదించడానికి ప్రయత్నిస్తారు. ఏ పనీ న్యూనత అనుకోరు కనక ఆ దేశాలు ప్రగతి సాధించాయి.. చదువన్నది జ్ఞానానికి గాని సంపాదనకిగాదు అనుకోవాలి ప్రతివారూ" ఆవేశంగా అంది .

ఏమనాలో తోచనట్టు చూస్తుండిపోయాడు.

"శ్రీనూ.. బీకాం చదివావు. నలుగురి పిల్లలకి ట్యూషన్లు చెప్పచ్చు. బాగా చెపుతావన్న నమ్మకం కలిగిస్తే పదిమంది వారే వస్తారు. డ్రైవింగ్ వస్తే ఏ టాక్సీనో, ఆటోనో నడుపు. అదీ చాతకాకపోతే నాలుగు బజ్జీలు, వడలు వేసి అమ్ముకో. ఇంటింటికి బజారుసామాన్లు అందించే వ్యాపారం పెట్టి- నాలాంటి ముసలివారికి, వంటరివారికి బిల్లు కట్టి పెట్టు. ఇద్దరు ముగ్గురు కలిసి ఆఫీసులకి మధ్యాహ్నంపూట లంచ్‌టైములో ఇడ్లీ, వడలాంటివి ఇట్లో తయారు చేయించి సప్లయ్ చేయండి. చూడు శీను, నీతిగా నిజాయితీగా పని చేస్తే ఎంతచిన్నపని చేసినా నిన్ను మెచ్చుకుంటుంది లోకం. ఈ గుండాగిరి, రౌడీయిజంతో మీరు ఎంత గొప్ప డ్రస్సులు వేసి, కార్లలో తిరిగినా మిమ్మల్ని అసహ్యించుకుంటారే గాని గౌరవించరు. కన్నవాళ్లకి దూరంగా ఏ క్షణంలో పోలీసులకు దొరికిపోతామో అన్న భయంతో దొంగబతుకు బతికేకంటే స్వశక్తిని నమ్ముకుంటే ఈ హింసదౌర్జన్యాలమధ్య మీరెన్నాళ్లు ప్రశాంతంగా బతకగలరు. కంటినిండా సుఖంగా ఎలా నిద్రపోగలరు. బాబూ ఈ పంధా విడిచి నీకు తోచిన చిన్నపనైనా చేసి హాయిగా తిని, ప్రశాంతంగా నిద్రపోండి నాయనా!"

"ఆ ఇదంతా చెప్పడం సులువే. ఇలా బజ్జీలమ్మి, వడలమ్మి ఏం సంపాదిస్తాం ఎన్నాళ్లు సంపాదిస్తాం..." హేళనగా అన్నాడు. లలితమ్మ విరక్తిగా నవ్వింది.

"అవును బాబూ నిజాయితీతో సంపాదించేది తక్కువే కావచ్చు. ఇలా అక్రమంగా సంపాదిస్తే తేరగా వేలు, లక్షలు సంపాదించవచ్చు. బెదిరించి కార్లల్లో తిరగచ్చు. దర్జాగా బతకడానికి అలవాటు

పడిన మీకు మామూలు సంపాదన కంటికి ఆనదు.. మీ ఆలోచనాధోరణి చూస్తుంటే ఈ దేశం భవిష్యత్తు ఏమిటన్న బెంగ కలుగుతుంది ... సరే బాబూ ఒకమాట చెప్పు. మీ దగ్గిర డబ్బు ఉంది. ఊర్లో అందరూ భయపడి దండాలు పెడ్తారు. కాని మీకు మనశ్శాంతి ఉందా. కుటుంబంలోని అభిమానాలు, అప్యాయతలూ ఉన్నాయా? నీవాళ్లే నిన్ను వదిలేసుకున్నారంటే నీవు చేస్తున్న ఈ పనులు వాళ్లకి చిన్నతనం, దుఃఖం కలిగిస్తున్నాయనేగా. నీలాంటి వాడికి ఏ తండ్రి రేపు పిల్లనిస్తాడు బాబూ. ఈ ఉడుకు రక్తం వేడిలో ఇదంతా ఈ రోజు నీకు బాగుండచ్చు. రేపు నీకు భార్యాబిడ్డలు సంసారం కావాలనిపిస్తాయి. దినదినగండంగా బతికే మీకు, ఏ రోజు ఏ పోలీసులు పట్టికెడతారో, ఏ ముఠాతగాదాల్లో కత్తి పోట్లబారిన పడతారో తెలియని స్థితిలో వారిని ఏం చూస్తావు. ఈ హింస విడిచిపెట్టి సమాజంలో గౌరవంగా బతకండి నాయనా- నా మనవడి వయసువాడివి. నేను చెప్పింది ఆలోచించు.."

శ్రీను మొహంలో రంగులు మారాయి. ఆవిడ వంక చూడలేనట్టు చూపు మరల్చుకున్నాడు.

"చూడు నాయనా. మనిషిని జయించడానికి, ఒకపని సానుకూలపడడానికి హింసకంటె శాంతి, అహింసా సిద్దాంతాలే బాగా పనిచేస్తాయని గాంధిగారు నిరూపించారు. అయనే కనక హింసాయుతసమరానికి దిగితే, దౌర్జన్యయుత పద్దతులు అవలంబిస్తే మనకు స్వతంత్రం వచ్చేదా? నాలుగు తన్ని జైల్లో పారేసి, కాల్చి చంపేవారు. ఆయన శాంతియుతసమరం, అహింసాత్మక సమరానికి ఏమీ చేయలేక తలవంచి, రెండొందలేళ్లు పాలించినవారు మనదేశం విడిచి వెళ్లారు. అంతదాకా ఎందుకు నీవు నాతో ఇలా కూర్చుని ఎందుకు మాట్లాడుతున్నావు. నేను ప్రతిఘటించలేదు కాబట్టి. నీ మీద తిరగబడితే నన్ను పొడిచినా పొడిచేవాడివి. అరిస్తే పీకనొక్కేవాడివి. పోలీసులకి చెప్పి ఉంటే మీ వాళ్లచేత నాపని పట్టించేవాడివి. నీవు చెప్పినట్టు శాంతంగా ఉన్నాను. ఆకలితో ఉన్న నీకు తిండిపెట్టి ఆదరించానన్న విశ్వాసంతో నన్ను నీ నాయనమ్మలా అనుకున్నావు. అంటే శాంతిసామరస్యాలకి, అహింసకి మనిషిని లొంగదీసుకునే గుణం ఉందని మనం ఒప్పుకోవాలి. మంచిగా విషం తాగించవచ్చని మనవాళ్లు ఊరికే అనలేదు. భగవద్గీత చెప్పినా, ఖురాను, బైబిలు, బాబాలు, రామకృష్ణమఠంలో చెప్పినా, అరవిందాశ్రమంలో చెప్పినా 'అహింస పరమో ధర్మః' అనే చెబుతారు. ఈ హింసా

## హృదయం

ఈ హృదయం యదార్థమైనది, నిష్కపటమైనది, సరళమైనటువంటిదీను. దీనికి వంచించే గుణముండదు. దీనికి ఎన్నో ప్రజ్ఞాపాటవాలున్నాయికాని, కాపట్యం లేదు. ఉన్నదానిని ఇది ప్రతిబింబిస్తుంటుంది. అదే దాని సౌందర్యం. భగవంతుణ్ణి నువ్వెన్నటికీ మస్తిష్కంద్వారా దర్శించలేవు.

ఈలోకంలో విలువైనదేదైనా...అది ప్రేమ అను, సౌందర్యమను, భగవంతు డను...వీటన్నిటినీ ఈ హృదయంద్వారానే తెలుసుకోగలవు.

-రజనీష్

ధోరణి నిన్ను ఎప్పటికీ గమ్యం చేర్చదు. నిన్ను ప్రశాంతంగా బతకనీయదు. తలెత్తుకు తిరగనియదు."

శ్రీను ఆవిడ మాటలు కాదనలేనివాడిలా తలదించుకున్నాడు. అతనిలో సంఘర్షణ ఆమెకి అర్ధమయింది.

"ఈ ఊబిలోంచి త్వరగా బయటపడు, పూర్తిగా కూరుకుపోకముందే.."

"బయటపడి నేనెలా బతకాలో.. ఏంచేసి పొట్టపోసుకోవాలో, అదీ మీరే చెప్పండి, నావాళ్లని ఎలా ఆదుకోను-" విరక్తిగా అన్నాడు.

"చూడు శీనూ.. నీకు మనస్పూర్తిగా బయటపడాలంటే నీకు నేను సాయం చేస్తాను. నా దగ్గిర అవసరాన్ని మించిన డబ్బుంది. నా పిల్లలు అమెరికాలో లక్షలు సంపాదించు కుంటున్నారు. నేను నీకు డబ్బుమదుపు పెడతాను ఏదన్నా వ్యాపారం చేసుకో. పాతికవేలు, ఏభైవేలు నీకు అవసరమైనంత నేను ఇస్తాను."

"మీరిస్తారా.. అంతడబ్బు నాకు మీరిస్తారా.. " ఆశ్చర్యంగా చూసాడు.

"అవునుబాబు. నాడబ్బు ఒక్క మనిషినన్నా సన్మార్గంవైపు మళ్లించిందన్న సంతృప్తి చాలు నాకు. ఒక్క మంచపనికి నాడబ్బు ఉపయోగపడిందన్న సంతోషం ఒక జీవితాన్ని బాగుచేశానన్న తృప్తి - నాకు దక్కనీ..."

"ఏవ్యాపారం చేయను" బేలగా చూశాడు.

"ఏదన్నాసరే, నీకు ఏది నచ్చితే అది. ఆలోచించి చెప్పు. ఏం చేసినా నామోషి అనుకునే రోజులు పోయాయి. ఈ రోజుల్లో ప్రభుత్వంకూడా నిరుద్యోగులకి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. నీకు తోడుగా ఇద్దరుముగ్గురిని కూడకట్టుకుని ఏదో ఒకటి చేయచ్చు. ముందు ఏదో చెయ్యాలన్న నిర్ణయానికి రా..."

"అన్న ఏం అంటాడో.. నన్ను వదులుతాడో లేదో.. బయటికి వదిలితే అల్ల గుట్టురట్టులు తెలిసిపోతాయని వదలకపోతే-" శీను మొహంలో కలవరం.

"మంచిగా చెప్పి బయటపడు. నీ తల్లిదండ్రులు ఈ డబ్బు ముట్టడంలేదని, బీదరికంలో మగ్గుతున్నారని, వాళ్లని కొడుకుగా ఆదుకునే బాధ్యతకోసం వదలమని మంచిగా చెప్పు."

"నేను మంచిగా బతకాలన్నా ఈ పోలీసులు బతకనిస్తారా? ఊర్లో ఏం గొడవలు జరిగినా మాలాంటివాళ్లని తన్ని, లాక్కుపోయి జైల్లో పడేస్తారు. ఇపుడు మంచిగా బతుకుతానంటే నమ్ముతారా?" బేలగా చూశాడు.

"చూసావా? నీవు ముందాలోచన లేకుండా చేసిన పనికి ఎలాంటి చిక్కుల్లో ఇరుక్కున్నావో, చూశావా? నీతినియమాలతో బతుకుతూంటే ఒకటిరెండుసార్లు నమ్మకపోయినా, తరువాతయినా నమ్ముతారులే. నీకు హామీగా నేనుంటాను. పోలీస్ కమీషనర్ మా కుటుంబ స్నేహితులు. నేను ఆయనతో నీ విషయం మాట్లాడతాను. ముందు నీవు మీ అన్నతో మాట్లాడి, ఆ ఊబిలోంచి బయటపడు. తరువాత నేను చూసుకుంటాను" నమ్మకంగా భరోసా ఇచ్చింది.

శ్రీను మొహంలో మబ్బులు వీడి క్రమేపి చంద్రుడుదయించినట్టు- మొహం తేటపడింది. అతని కళ్లు తడి అయ్యాయి. చటుక్కున లేచి లలితమ్మ కాళ్లదగ్గర కూలబడి "అమ్మా నన్నీ ఊబిలోంచి పైకి లాగండమ్మా. నాకింక ఈ జీవితం వద్దు. నాకు అందరిలా స్వేచ్ఛగా బతకాలని ఉంది" భోరుమంటూ కాళ్లమీద తలపెట్టి ఏడవడం ఆరంభించాడు. లలితమ్మ అతని తలనిమిరి, కొంగుతో కన్నీళ్లు తుడిచింది. కన్నీటితో పాప ప్రక్షాళన అయినట్టు అతని మొహం తేటపడింది. అభయం ఇస్తున్నట్టు తల నిమిరింది లలితమ్మ.

గడియారం ఠంగున పన్నెండు కొట్టింది. ప్రపంచానికి ఇంకో కొత్త రోజు అందించడానికి కొత్తవెలుగు ప్రాదించడానికి సూచనగా..